## ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ పెయింటింగ్ సర్వీస్ క్యాంపెయిన్

**విజయవాడ, ఆగస్టు 11 (ఆంధ్రప్రభ):** ఇంటికి రంగులు వేయడం చాలా ఒత్తిడితో కూడు కున్న పని. ఎందుకంటే, కాంట్రాక్టర్‌ను సమన్వయం చేసుకోవడం, సరైన రంగులను ఎంచుకోవడం, సమయపాలన పాటించడం, పరిశుభ్రత, వాటర్‌ప్రూఫింగ్ సమస్యలను పరిష్కరించుకోవడం వీటితో పాటు నాణ్యత తదితర అంశాలు ఇమిడి ఉంటాయి. ఈ ప్రధా న అంశాలను గుర్తించిన ఏషియన్ పెయింట్స్ ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ పెయింటింగ్ సర్వీస్ క్యాంపెయిన్ ను దక్షిణాది వినియోగదారుల కోసం ప్రారంభించింది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ... ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోవడం అనేది ప్రతీ ఒక్కరికీ ఎంతో ప్రత్యేకమైన భావోద్వేగంతో కూడుకున్న విషయమన్నారు. అయితే, నాణ్యత, పనుల నిర్వహణ, సమయపాలన, సుదీర్ఘకాల రక్షణకు సంబంధించిన ఆందోళనల వల్ల ఇది తరచుగా తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తుందన్నారు. అందుకే బ్యూటిఫుల్ హోమ్స్ పెయింటింగ్ సర్వీస్ ద్వారా తాము ప్రొఫెషనల్ నైపుణ్యం, అత్యుత్తమ సేవా ప్రమాణాలు, సమయానికి పనులు పూర్తి చేయడం, నమ్మకమైన వారంటీలను ఒకే చోటికి చేర్చి పెయింటింగ్, వాటర్‌ప్రూఫింగ్ పరిష్కారాన్ని అందించే వ్యవస్థను రూపొందించామని పేర్కొన్నారు. ఏఐ కలర్ విజువలైజేషన్‌ను తమ సర్వీస్ అత్యుత్తమ పని తనంతో అనుసంధానించడం ద్వారా, గృహ యజమానులకు గదుల రూపురేఖలు మార్చే ప్రక్రియను ఎంతో సులభమైన, కచ్చితమైన అనుభవంగా మారుస్తున్నామన్నారు. ఇంటి మార్పు ప్రక్రియను మరింత సరళంగా, అంచనాలకు తగినట్లు, ఆనందదాయకంగా మార్చడం తమ లక్ష్యమన్నారు. దీని వల్ల గృహ యజమానులు శ్రమ లేకుండా, అంతిమంగా వచ్చే అందమైన ఫలితాన్ని మాత్రమే ఆస్వాదించగలుగుతారని పేర్కొన్నారు.

## ఇన్‌టెక్స్ బహుళ విభాగాల విస్తరణతో హోమ్ అప్లయన్సెస్ పోర్ట్‌ఫోలియో బలోపేతం

**విజయవాడ, ఆగస్టు 11 (ఆంధ్రప్రభ):** భారతదేశంలోని ప్రముఖ స్వదేశీ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్లలో ఒకటైన ఇన్‌టెక్స్ టెక్నాలజీస్, భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ డ్యూరబుల్స్ మార్కెట్లో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకునే విస్తృత వ్యూహంలో హోమ్ అప్లయన్సెస్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తున్నట్లు ఇన్‌టెక్స్ టెక్నాలజీస్ డైరెక్టర్ కేశవ్ బన్సల్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... తమ కన్స్యూమర్ డ్యూరబుల్స్ వ్యాపారంలో నమోదైన బలమైన వృద్ధి, ఇన్‌టెక్స్ బ్రాండ్‌పై వినియోగదారుల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శన మన్నారు. వినియోగదారుల ఆకాంక్షలు మారుతున్న నేపథ్యంలో, నాణ్యత, విశ్వసనీయత అందుబాటు ధరల్లో విలువను అందించే మరింత సమగ్రమైన హోమ్ అప్లయన్సెస్ పోర్ట్‌ఫోలియోను నిర్మించేందుకు స్పష్టమైన అవకాశాన్ని తాము చూస్తున్నామన్నారు. ఫ్యాన్లు, వాటర్ హీటర్లు, స్మాల్ డొమెస్టిక్ అప్లయన్సెస్ విభాగాల్లోకి తమ విస్తరణ ఈ వ్యూహానికి సహజమైన కొనసాగింపు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఈ వ్యాపారం ఇన్‌టెక్స్‌కు ముఖ్యమైన వృద్ధి చోదకంగా మారుతుందని, దేశంలో అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ డ్యూరబుల్స్ మార్కెట్లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తాము విశ్వసిస్తున్నామన్నారు.

## తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట, ఆగస్టు 11 (ఆంధ్రప్రభ):** ప్రభుత్వం అందిస్తున్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట పిహెచ్సిలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాన్ని ఎమ్మెల్యే తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లా డుతూ ప్రసారం జరిగిన ప్రతి తల్లి బిడ్డను ప్రభుత్వాన్నించే వాహనం ద్వారా సురక్షితం గా వారి ఇంటి వద్దకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. తల్లి బిడ్డ ఆరోగ్య పరిరక్షణలో ఈ సేవ ఉపయోగకరంగా ఉంటుందన్నారు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ వాహ నంలో 6 ఎయిర్ బ్యాగులతో పాటు కాల్ సెంటర్కు అనుసంధానం అత్య వసర బటన్ ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యులు ఎమ్మెల్యే తాతయ్యకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకట నరసింహారావు వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు శ్రీనివాసరావు నాగేశ్వరరావు వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ హరీష్ డాక్టర్ రాజేశ్వరి డాక్టర్ రాజకుమార్ డాక్టర్ అరుణ డాక్టర్ లక్ష్మీప్రసన్న పీహెచ్సీ వైద్యులు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## 62వ డివిజన్‌లో సర్ కార్యక్రమం



సర్ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు

**పాయకాపురం, ఆగస్టు 11ఆంధ్రప్రభ):** విజయవాడ సెంట్రల్ మాజీ శాసనసభ్యుడు మల్లాది విష్ణు ఆదేశాల మేరకు సర్ ప్రోగ్రాంలో ఎవరైతే ఇంకా ఓటు లింకు కానీ, ఓటర్లకు నోటీసులను, వైసీపీ శ్రేణులు, 93,94వ బూత్ ఇన్చార్జులు రాధ,వేము హైమావతిలు, బి.ఎల్.ఓలతో కలిసి అందజే శారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అలంపూరు విజయ్ కుమార్, 62వ డివిజ న్ ప్రెసిడెంట్ సి.హెచ్. వి.రామిరెడ్డి,బోర బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

---

**కెనరా బ్యాంక్ Canara Bank** — సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695. ఇ-మెయిల్ :

### ఋణగ్రహీత/ హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. చేబోయిన సాయి చైతన్య, తండ్రి: లేటు చేబోయిన వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2, రెండవ అంతస్తు, వెంకటపయ్య ప్లాజా, యాదవల బజార్, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా-521108.
   శ్రీ లేటు చేబోయిన వెంకటేశ్వరరావు (ఋణగ్రహీత) మరియు శ్రీమతి లేటు చేబోయిన వెంకట రమణ (సహ-ఋణగ్రహీత).
2. చేబోయిన నాగ శివ ప్రసాద్, తండ్రి: లేటు చేబోయిన వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2, రెండవ అంతస్తు, వెంకటపయ్య ప్లాజా, యాదవల బజార్, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా-521108.
   శ్రీ లేటు చేబోయిన వెంకటేశ్వరరావు (ఋణగ్రహీత) మరియు శ్రీమతి లేటు చేబోయిన వెంకట రమణ (సహ-ఋణగ్రహీత).

డియర్ సర్ / మేడమ్,

విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, ఏఆర్ఎమ్ విజయవాడ బ్రాంచ్ నుండి శ్రీ లేటు చేబోయిన వెంకటేశ్వరరావు, తండ్రి: చేబోయిన రామస్వామి మరియు శ్రీమతి లేటు చేబోయిన వెంకట రమణ, భర్త లేటు చేబోయిన వెంకటేశ్వరరావు (ఇప్పటి నుండి ఋణగ్రహీతలుగా పరిగణించుదురు. ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టబద్ధ వారసులు) పొందిన ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం & లోన్ పొందిన తేది | తేది.31.07.2026 నాటికి వడ్డీతో కలిపి మొత్తం బకాయి |
|---|---|---|
| Housing Loan 33657740000789 | రూ.25,00,000/- తేది.06.02.2016 | రూ.21,31,742.00 |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూల్‌లో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణ సౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని **తేది. 29.06.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.21,31,742.00** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగినది.

**ఆస్తుల యొక్క వివరములు**

**ఐటెమ్ నెం.1:** కృష్ణా జిల్లా, గుణదల ఎస్ఆర్ఓ, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ ఏరియా, ప్రసాదంపాడు గ్రామం, ప్రసాదంపాడు గ్రామ ఆర్ఎస్‌నెం.65/7లోని 235.7 చ॥గ॥లు (సవరించిన తరువాత కొలతలు తరువాత 242.0 చ॥గ॥లు) లేదా 197.11 చ॥మీ॥ల విస్తీర్ణంల నివాస స్థలం. **హద్దులు: తూర్పు** : మువ్వ శ్రీనివాసరావు గారి ఆస్తి, **దక్షిణం** : రోడ్డు, **పడమర** : చెన్ను రమేష్ గారి ఆస్తి, **ఉత్తరం** : యర్రంశెట్టి రాము గారి ఆస్తి.

**ఐటెమ్ నెం.2:** ఐటెమ్ నెం.1లోని ప్రసాదంపాడు ఆర్ఎస్‌నెం.65/7లోని 235.7 చ॥గ॥లు (సవరించిన తరువాత కొలతలు తరువాత 242.0 చ॥గ॥లు) లేదా 197.11 చ॥మీ॥ల విస్తీర్ణం ల నివాస స్థలంలో 37.15 చ॥గ॥లు లేదా 31.06 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా ఉమ్మడి హక్కులతో గల స్థలం అందు వెంకటప్పయ్య ప్లాజా అనే పేరుతో బిల్డర్ నిర్మించిన అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులోని 800 చ॥అ॥లు ప్లింత్ ఏరియా+120 చ॥అ॥లు కామన్ ఏరియా+80 చ॥అ॥లు కార్‌పార్కింగ్ ఏరియాతో గల ఐటెమ్ నెం.2 యొక్క ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2. **హద్దులు: తూర్పు** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : మెట్లు మరియు కామన్ కారిడార్, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

**టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ లేటు చేబోయిన వెంకటేశ్వరరావు, 2.శ్రీమతి లేటు చేబోయిన వెంకట రమణ. ప్రాతినిధ్యం వహిస్తున్న లీగల్ వారసులు. 1.చేబోయిన సాయిచైతన్య, 2.చేబోయిన నాగ శివప్రసాద్.**

*గమనిక :* మునుపు జారీ చేసిన **SARFAESI** నోటీసులు విస్మరించుకోగలరు.

**తేది:05-08-2026, స్థలం:విజయవాడ** — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

---

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

**Appendix – II – A**
**[See Proviso to Rule 6(2)]**

### చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: **మెస్సర్స్ శ్రీ పద్మజ & కో, పార్ట్‌నర్స్ : 1. శ్రీమతి రాజపుత్ర దేవి ప్రియాంక, భర్త : రాజపుత్ర మహేంద్ర కార్తీక్. 2. శ్రీమతి నూతక్కి వెంకట సత్యవతి, భర్త : నూతక్కి శ్రీ రామకృష్ణ.** రిజిష్టర్డు ఆఫీస్ : డి.నెం.76-8/9-11, క్రాంబే రోడ్డు, భవానీపురం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520012. యూనిట్ చిరునామా: డి.నెం. 19-58/2, టెలిఫోన్ కాలనీ, గొల్లపూడి, విజయవాడ, కృష్ణాజిల్లా - 521225. **హామీదారులు : 1. శ్రీమతి రాజపుత్ర దేవి ప్రియాంక,** భర్త : రాజపుత్ర మహేంద్ర కార్తీక్, ఫ్లాట్ నెం.సి-1, శ్రీ పద్మజ టవర్స్, స్వాతి థియేటర్ ప్రక్కన, క్రాంబే రోడ్డు, భవానీపురం, విజయవాడ (అర్బన్), విజయవాడ - 520012. **2. శ్రీమతి నూతక్కి వెంకట సత్యవతి,** భర్త : నూతక్కి శ్రీరామకృష్ణ, ఫ్లాట్ నెం.404, లక్ష్మి నరసింహా హైట్స్, నందమూరి నగర్, సిద్దార్ధ వీధి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520015. వారు **డిమాండ్ నోటీసు తేది.29-07-2025** ప్రకారం **తేది.29-07-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.2,50,63,514/-** (అక్షరాల రెండు కోట్ల యాభై లక్షల అరవై మూడు వేల ఐదు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.30.07.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన చరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.16-09-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

**షెడ్యూలు చరాస్తి వివరములు**

ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ, ఏలూరు రోడ్డు, ఇఎస్ఐ హాస్పిటల్ బస్టాండ్ ప్రక్కన, క్రింది అంతస్తు, కమర్షియల్ బిల్డింగ్ వద్ద గల మెస్సర్స్ శ్రీ పద్మజ & కో యొక్క మెషినరీ. **మెషినరీ & ఈక్విప్‌మెంట్ వివరములు: 1.** Stright Knife Cutting Machine (2023 Model) - 1 No., **2.** Round Knife Cutting Machine (2023 Model) - 1 No., **3.** Steama Eco Electrical Steam Generator (2023 Model) - 1 No., **4.** Cutting Table (Iron Sturecture, Wood Pads including LED Lights) (2023 Model) - 8 Sets, **5.** Fans (2023 Model) - 11 Nos., **6.** Weighing Machine (2023 Model) - 1 No.

రిజర్వు ధర : రూ.1,20,000/- | ధరావత్తు : రూ.12,000/- | బిడ్ పెంపుదల : రూ.5,000/-

**ఇ-వేలం తేదీ : 16-09-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**
**వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు**

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:12-08-2026 నుండి 15-09-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే GST, స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటటరీ/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

*గమనిక :* ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

**తేది: 11-08-2026, ప్రదేశం: విజయవాడ** — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్ – 1 (RACPC 1 - 05252), 1వ అంతస్తు, కెకె టవర్స్, ఎం.జి. రోడ్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### డిమాండ్ నోటీసు

**(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు)**

ఈ దిగువ తెలిపిన రుణగ్రహీత **1. శ్రీ మొగిలి వెంకటేశ్వర్లు, తండ్రి: ఎం. మారయ్య,** బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయములు యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు మరియు రుణ ఖాతాలు నిరర్థక ఆస్తులు (యన్ పి ఏ) గా వర్గీకరించబడినవని ఈ ప్రకటనమూలముగా తెలియచేయుటమైనది. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 యొక్క 13(2) విభాగం పరిధిలో చివరగా తెలిపిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడినవి. కానీ అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి అందువలన వాటికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయుటమైనది.

| వ. నెం. | ఋణగ్రహీత(లు) పేర్లు | ఆస్తుల వివరములు / అమలు చేయవలసిన సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా | నోటీసు తేది | ఎన్‌పిఎ తేది | బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి) |
|---|---|---|---|---|---|
| 1. | **1. శ్రీ మొగిలి వెంకటేశ్వర్లు, తండ్రి: ఎం. మారయ్య,** డోర్ నెం.: 18-61, అశోక్ నగర్, తిరువూరు మండలం, తిరువూరు, ఎన్.టి.ఆర్. జిల్లా – 521235. **మరియు** ప్లాట్ నెం.: 11, వెంకటనరసింహపురం గ్రామం, కేసరపల్లి గ్రామ పంచాయితీ, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా – 521101. **హోమ్ లోన్ ఖాతా నెం.: 44228298466.** | **షెడ్యూల్:** కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని, గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామ పంచాయతి, వెంకటనరసింహపురం గ్రామము, ఆర్.యస్. నెం. 51/2, 52/2, 52/3 ఆర్ఎల్‌యూ., వి.జి.టి.యం. ఎల్.పి. నెం. 44/2006 లోని ప్లాట్ నెం. 11, మొత్తం 176 చ.గజాల ఖాళీ స్థలం. ఈ ఆస్తి శ్రీ మొగిలి వెంకటేశ్వర్లు గారు, తండ్రి: ఎం. మారయ్య గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 7084/2025, తేది: 05.07.2025 జె.ఎస్.ఆర్.ఓ., గన్నవరం, కృష్ణా జిల్లా. **ఆస్తి హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 14 స్థలం, 33'-0" అడుగులు; దక్షిణం: ప్లాట్ నెం. 10 స్థలం, 48'-0" అడుగులు; పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, 33'-0" అడుగులు; ఉత్తరం: ప్లాట్ నెం. 12 స్థలం, 48'-0" అడుగులు. పై నాలుగు హద్దుల మధ్యన మొత్తం 176 చ.గజాలు లేదా 147.15 చ.మీ.ల ఖాళీ స్థలం. | 20.07.2026 | 19.07.2026 | **తేది:20-07-2026 నాటికి రూ.12,84,612/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలగునవి |

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు చేపట్టడమైనది. పైన తెలిపిన రుణగ్రహీతను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 దినముల లోగా బకాయి మొత్తమును చెల్లించ వలసినదిగా కోరడమైనది. అట్లు చెల్లించని ఎడల, నోటీసు తేదీ నుండి 60 దినములు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం-2002 యొక్క 13వ విభాగంలోని (4)వ ఉప-విభాగం పరిధిలో తదుపరి చర్యలు చేపట్టబడతాయి. సదరు చట్టం యొక్క 13వ విభాగంలోని (8)వ ఉప-విభాగం పరిధిలోని నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం కలదని రుణగ్రహీతలకు సూచించడమైనది.

**తేది: 20-07-2026, ప్రదేశం: విజయవాడ** — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా